మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్

– ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాషా

కడప కార్పొరేషన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో మంచి మనసున్న వారని, పేదలు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిస్తే క్షణం ఆలస్యం చేయకుండా ఆర్థిక సాయం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా అన్నారు. శుక్రవారం డిప్యూటీ సీఎం నివాస క్యాంపు కార్యాలయంలో కడప నగరానికి చెందిన ఎం. శ్రీనివాసులు రెడ్డి, శైలజలకు రూ. 3.70 లక్షల చెక్కులను, చెన్నై అపోలో హాస్పిటల్‌లో మల్టి ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు సంబంధించి చికిత్స నిమిత్తం రూ. 25 లక్షల ఎల్‌ఓసీని నగరానికి చెందిన పఠాన్ బాషా మోహిద్దీన్ ఖాన్‌కు ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజద్‌బాషా మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సాయం చేయడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం చేసే విలువను రూ.5 లక్షల నుండి రూ.25 లక్షలకు పెంచారన్నారు. నగరంలో ఈ నాలుగేళ్లలో రూ. 8 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయం కింద పేద ప్రజలకు సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. కార్పొరేటర్లు సూర్యనారాయణ రావు, షఫీ, అజ్మతుల్లా, నాయకులు సుబ్బారెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.


లబ్ధిదారులకు చెక్కులు, ఎల్‌ఓసీ పత్రాలను అందిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

క్లుప్తంగా

వైకుంఠ దర్శనానికి ఏర్పాట్లు


దేవుని కడప ఆలయంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు

కడప కల్చరల్ : వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి సందర్భంగా వైష్ణవాలయాలలో శనివారం ఉత్తర ద్వార దర్శనానికి నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కడప నగరంలోని దేవునికడప శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వారం వద్ద ఆర్చిని ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విద్యుద్దీపాల కటౌట్లు ఆకర్శిస్తున్నాయి. జయనగర్ కాలనీలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, గడ్డిబజారు శ్రీ సత్యనారాయణస్వామి ఆలయంలో, హౌసింగ్ బోర్డు రామాలయంలో, బీకేఎం వీధిలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఉదయం 5 నుంచి వైకుంఠ ద్వార దర్శనం ఉంటుంది.

క్రిస్మస్ స్టార్ ఆవిష్కరణ

కడప వైఎస్ఆర్ సర్కిల్ : నగర పరిధిలోని 45వ డివిజన్ చెమ్ముమియాపేటలో క్రిస్మస్ పండగ సందర్భంగా ముందస్తు సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా శుక్రవారం క్రిస్మస్ స్టార్ ను 45వ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసులురెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు లింగారెడ్డి నందకిషోర్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్ : గ్రామాల్లోని ప్రజలు తమ ఇంటిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా హెల్త్ ఆఫీసర్ మురళి కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం నగర పరిధిలోని 45 డివిజన్ ఊటుకూరు గ్రామంలో డ్రైడేను నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో వర్షాకాల సమయంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. వర్షపు నీరు నిలిస్తే దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం అనురాధ, సుబ్రమణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

27 నుంచి కార్మికుల సమ్మె

కడప కార్పొరేషన్: మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 27వ తేది నుంచి సమ్మె చేస్తున్నామని, కార్మికులు అందుకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కే.సి.బాదుల్లా, నగర అధ్యక్ష, కార్యదర్శులు నరసింహులు, తారక రామారావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కార్మికులు ఆందోళన చేసి, సమ్మెకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటాద్రి, చంద్ర, మేలంగి రాజశేఖర్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మునయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు సెమీ క్రిస్మస్ వేడుకలు

కడప కల్చరల్ : ముందస్తు క్రిస్మస్ వేడుకలను శనివారం నిర్వహించి క్రీస్తు జన్మదినాన్ని గూర్చిన సందేశాన్ని జనులందరికి వివరించడం ఎంతో ముఖ్యమని ఆరోగ్యమాత క్షేత్రం డైరెక్టర్ ఫాదర్ ఎండీ ప్రసాద్‌రావు అన్నారు. క్రిస్మస్ ముందస్తు వేడుకల్లో భాగంగా శుక్రవారం ఆరోగ్యమాత క్షేత్రంలో ఆయన విలేకరులకు ఈ వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా బ్రదర్ దళవాయి రవిని గురువుగా కడప కథోలిక మేత్రాసన పోస్తులిక పాలన అధికారి డాక్టర్ రెవరెండ్ బిషప్ గాలి బాలి అభిషేకిస్తారన్నారు.

చీరల పంపిణీ

కడప కోటిరెడ్డిసర్కిల్ : క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని శుక్రవారం పలువురు పేదలకు చీరెలు పంపిణీ చేశారు. ఏపీ రాష్ట్ర మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు ఇల్లూరు సురేష్ ఆధ్వర్యంలో వినాయక నగర్ దండు కాలనీలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ భవనాసి సుదీర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను పేదలు కూడా సంతోషంగా నిర్వహించుకోవాలన్న ఉద్దేశ్యంతో సురేష్ దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో న్యాయవాది ఓబులేశు, ఉపాధ్యక్షులు వెంకటేశ్, నగర అధ్యక్షులు డేవిడ్ సత్యరాజు, ఉపాధ్యక్షులు మణి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : టాటా బీఎస్-6 బస్సులు రానున్నాయని, వీటిపై ఇస్తున్న శిక్షణను డిపో గ్యారేజీ ఇన్‌ఛార్జిలు, ఎలక్ట్రిషియన్లు, మెకానిక్‌లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజా రవాణాధికారి పొలిమేర గోపాల్‌రెడ్డి, టాటా సంస్థ ప్రతినిధి నిషాంత్‌లు తెలిపారు. శుక్రవారం కడప నగరంలోని డీపీటీఓ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా టాటా బీఎస్-6 బస్సులను కొనుగోలు చేస్తోందని, వాటి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాత టాటా బీఎస్-4 బస్సులు గురించి, వాటి వేరియన్సీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎంఈ పి.లక్ష్మిభాస్కర్, మెకానిక్‌లు పాల్గొన్నారు.

వైవీయూలో గణిత సదన్ ప్రారంభం


వైవీయూ: గణిత సదన్‌ను ప్రారంభిస్తున్న వీసీ ఆచార్య చింతా సుధాకర్


కడప ఎడ్యుకేషన్ : రామానుజన్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయంలో గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'గణిత సదన్'ను వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య ప్రారంభించారు. జాతీయ గణిత దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం సదన్‌ను ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీని ద్వారా సైన్స్‌ల్యాబ్, మ్యాథ్స్‌ల్యాబ్స్ ప్రోగ్రాంలను అభ్యసించేందుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలను నిర్వహించి గణితం పట్ల ఆసక్తి పెంపొందించవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, గణితశాస్త్ర విభాగాధిపతి ఆచార్య జి. కాత్యాయని, డా. సునీత, డా. శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

– గణితశాస్త్రాన్ని అభ్యసించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు నిత్యజీవితంలో సైతం ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. సలీంబాషా పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రామానుజన్ గొప్ప ఆలోచనల గురించి, గణితశాస్త్ర ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

గణితంపై మక్కువ పెంపొందించుకోవాలి

కడప ఎడ్యుకేషన్: విద్యార్థులు గణితం పట్ల మక్కువ పెంచుకోవాలని హెచ్‌ఎం పి. మేరీ అన్నారు. గణిత పితామహుడు రామానుజన్ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక చెమ్ముమీయాపేట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్ర నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం


గ్రామస్తులతో వీధి దీపాలను స్విచ్ ఆన్ చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

– ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

కమలాపురం: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని జంగంపల్లెలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వీధి దీపాలను శుక్రవారం పూజ చేసి గ్రామస్తులతోనే స్విచ్ ఆన్ చేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి జంగంపల్లెలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో నుంచి మెయిన్ రోడ్డు వరకు విద్యుద్దీకరణ, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. తాను స్పందించి గ్రామంలో ముందుగా విద్యుద్దీకరణ పనులు చేపట్టామన్నారు. అవసరం ఉన్న చోట సీసీ రోడ్లు నిర్మిస్తామన్నారు. సర్పంచ్ చిన్ని మాట్లాడుతూ ఎమ్మెల్యే తన సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, పుత్తా మధు, పీవీ క్రిష్ణారెడ్డి, జయ సుబ్బారెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, లక్ష్మీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన:

మండల పరిధిలోని జంగంపల్లెలోని ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై విద్యార్థులతో ఆరా తీశారు. అనంతరం ఎస్సీ కాలనీలో నిర్మాణంలో ఉన్న రామాలయాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. నిర్మాణానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందిస్తానని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు.

కులధృవీకరణ పత్రాలు ఇవ్వాలి


ఎమ్మెల్సీకి వినతిపత్రాన్ని సమర్పిస్తున్న దృశ్యం

కడప కోటిరెడ్డిసర్కిల్ : పెరుమల్లై కల్లర్ కులానికి కుల ధృవీకరణ పత్రాన్ని ప్రభుత్వం మంజూరు చేయాలని ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి తంగపాండి, వైఎస్సార్ జిల్లా కో ఆర్డినేటర్ పాండి తెవార్‌లు కోరారు. శుక్రవారం కడప నగరంలో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిని వారు కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర విభజన తర్వాత పెరుమల్లై కల్లర్ కులానికి సంబంధించిన దాదాపు 50 వేల మందికి పైగా రాష్ట్రంలో స్థిరపడ్డారన్నారు. అయితే ఈ కులానికి సంబంధించి ఎలాంటి ధృవీకరణ పత్రాలు జారీ చేయకపోవడంతో భవిష్యత్తులో తమ పిల్లలను పాఠశాలల్లో, ఉద్యోగాల్లో చేరాలన్నా కుల ధృవీకరణపత్రం అందక ఇబ్బందులు తప్పవన్నారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తంగస్‌పాండి, జాయింట్ సెక్రటరీ మానస తెవార్ పాల్గొన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

కడప ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం వెంటనే స్పందించి 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని ఏపీ సీపీఎస్ సంఘం రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ ఎస్సార్ వెంకట జనార్ధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నిత్యం పెరుగుతున్న ధరలను ఉద్యోగులు భరించాలి అంటే ప్రభుత్వం పెద్ద మనుసుతో ఉద్యోగులకు మధ్యంతర భృతి ఈ సంవత్సరం జులై నుంచి ప్రకటించి జనవరి నెల జీతంలో కలిపి ఇవ్వాలని, మిగతావి అరియర్స్‌గా ఇవ్వాలని కోరారు. అలాగే పీఆర్‌సీని త్వరగా అమలు చేయాలని కోరారు.

వైఎస్సార్ పోషణ కిట్లు అందజేత

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప ఐసీడీఎస్ అర్బన్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో లబ్దిదారులైన గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు శుక్రవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ సునంద మాట్లాడుతూ అన్ని కేంద్రాల్లో కిట్లను అందజేశామని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

సచివాలయ సిబ్బందికి నైపుణ్యం అవసరం


మాట్లాడుతున్న వెంకట సుబ్బయ్య

కడప కోటిరెడ్డిసర్కిల్ : గ్రామ సచివాలయం సిబ్బందికి సాంకేతిక నైపుణ్యత శిక్షణ చాలా అవసరమని జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి జి వెంకటసుబ్బయ్య తెలిపారు. శుక్రవారం నగరంలోని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థలో జిల్లాలోని గ్రామీణ సచివాలయంలో పనిచేస్తున్న సచివాలయం సిబ్బంది రెండో బ్యాచ్ శిక్షణా కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. సిబ్బందికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన అవసరమని, అలాగే సాంకేతిక పరిజ్ఞానం కూడిన నైపుణ్యత చాలా అవసరమని తెలిపారు. ప్రతి సచివాలయం నుంచి ఇద్దరు సిబ్బంది చొప్పున మార్చి వరకు ఈ శిక్షణలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ వార్డు సచివాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామకృష్ణ, నిహార్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతియాజ్ పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ


డైరీని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ సుబ్బారెడ్డి

కడప ఎడ్యుకేషన్: ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘానికి సంబంధించిన 2024 సంవత్సర నూతన డైరీని శుక్రవారం ఆవిష్కరించారు. కడప పీఎస్‌టీయూ కార్యాలయంలో ఆ సంఘ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్సీ పొచంరెడ్డి సుబ్బారెడ్డి, టాపర్స్ అకాడమి చైర్మెన్ జనార్ధన్‌రెడ్డి, ప్రగతిశీల ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెక్కల జమాల్‌రెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పిసి రెడ్డెన్నలు ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి ఎలియాస్‌రెడ్డి , ఉపాధ్యక్షులు రామాంజనేయరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ మజహరుల్ తదితరులు పాల్గొన్నారు.

కడపలో అభివృద్ధి పరుగులు


ఓంశాంతి నగర్‌లో ప్రభుత్వ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

కడప కార్పొరేషన్: కడపలో కనీ, వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరుగుతోందని, దీనికి ప్రధాన కారణం మన జిల్లా వాసి ముఖ్యమంత్రిగా ఉండటమేనని జేసీఎస్ అధ్యక్షుడు పి. జయచంద్రారెడ్డి, 13వ డివిజన్ కార్పొరేటర్ ఎం. రామలక్ష్మణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఓంశాంతి నగర్‌లో ×ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే౯ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రభుత్వ సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి, వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న మళ్లీ సీఎంగా రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

34వ డివిజన్‌లో....

34వ డివిజన్‌లోని బళ్లారి రోడ్డు ప్రాంతంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేసీఎస్ అధ్యక్షుడు సుభాన్‌బాషా, కన్వీనర్ ఎస్ఎండీ షఫీ తదితరులు హాజరయ్యారు. ముందుగా వారు ప్రభుత్వ సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ×ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలంటే । బుక్‌లెట్లు అందజేసి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ ఇన్‌చార్జి ఏ. అలీ, కార్పొరేటర్ షంషీర్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్. సుబ్బారెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సామర్థ్యాల పెంపుతో ఒత్తిడి దూరం


మాట్లాడుతున్న రాజయోగిని శివలీల

వైవీయూ : చేస్తున్న పనిలో సామర్థ్యాలు పెంచుకోవడం ద్వారా ఒత్తిడి జయించవచ్చని వైవీయూ వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. శుక్రవారం వైవీయూలోని అన్నమాచార్య సెనెట్ హాల్‌లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'స్ట్రెస్ మేనేజ్‌మెంట్'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ బాల్యదశ నుంచే భౌతికంగా, మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారన్నారు. మొక్కలలో, జంతువులలో ఒత్తిడిని నివారించే మార్గాలను ఉదహరించారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి మాట్లాడుతూ అననుకూల పరిణామాల వలన ఒత్తిడికి లోనవుతుంటారన్నారు. దీర్ఘకాలిక ప్రణాళిక ద్వారా ఒత్తిడిని దూరం చేసుకోవచ్చన్నారు. వైజాగ్ బ్రహ్మకుమారీస్ సీనియర్ రాజయోగిని బి.కె. శివలీల మాట్లాడుతూ మనుషుల్లో మానసిక స్థితిని మార్చుకోమని ఒత్తిడి సూచిస్తుందన్నారు. ఒత్తిడిని తగ్గించుకునేందుకు ధ్యానం ఒక ఉన్నత మార్గమన్నారు. సానుకూల ఆలోచనలు ఒత్తిడిని దూరం చేస్తాయన్నారు. అనంతరం రాజయోగిని సత్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. వెంకట్రామిరెడ్డి, డా. ఎల్. దాక్షాయని, బ్రహ్మకుమారీస్ బి.కె. ప్రదీపిక, బి.కె. నందిని, బి.కె.రాధిక, రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఉత్తమ ఆవిష్కరణలతో ప్రత్యేక గుర్తింపు


ఒమన్ ఆచార్యుడికి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

వైవీయూ: సమాజానికి అవసరాలను తీర్చే ఆవిష్కరణలతో భవిష్యత్తు పరిశోధకులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, ఆ దిశగా ఆలోచనలు సాగాలని ఒమన్ దేశరాజధాని మస్కట్‌లోని సుల్తాన్ క్యాబోస్ విశ్వవిద్యాలయం అనలిటికల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ కెమిస్ట్రీ ఆచార్యులు డా. రంగరాజ్ సెల్వరాజ్ అన్నారు. వైవీయూలో నానోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశోధనలు చేసేటప్పుడు లైవ్ వీడియోలు రూపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు అత్యంత సులువుగా అవగాహన కల్పించవచ్చని తెలిపారు. అనంతరం ×టిడీ నానోస్ట్రక్చర్ మెటీరియల్ ఫర్ ది ఎఫెక్టివ్ సపరేషన్ ఆఫ్ ఆయిల్ ఫ్రం వాటర్ అండ్ వేస్ట్ వాటర్౯ అన్న అంశంపై ఉపన్యసించారు.

మస్కట్ యూనివర్సిటీతో వైవీయూ ఎంఓయూ..

వైవీయూ మెటీరియల్ సైన్స్ అండ్ నానోటెక్నాలజీ, మస్కట్‌లోని సుల్తాన్ కబుస్ యూనివర్సిటీ పర్యావరణశాఖ మధ్య ఎంఓయూ కుదిరింది. ఆ విశ్వవిద్యాలయ ఆచార్యులు డా. రంగరాజ్ సెల్వరాజ్, వైవీయూ ఆచార్యులు డా. ఎం.వి. శంకర్, డా. బి. విజయ్‌కుమార్‌నాయుడులు అవగాహన పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.